క్లుప్తంగా

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మోతీనగర్: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం ఉదయం 9 గంటలకు అల్లాపూర్ డివిజన్‌లో సీసీ రోడ్లు, పార్కులు, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు కార్పొరేటర్ సబిహాబేగం పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అన్ని బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్స్ మేళాకు విశేష స్పందన



మేళాలో కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్‌లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్స్ మేళాకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని మేళా వ్యవస్థాపక చైర్మన్ అక్బర్‌అలీ, ప్రధాన కార్యదర్శి గంగాదర్లు పేర్కొన్నారు. ఈ మేళాలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో చేనేత కార్మికులచే స్వయంగా నేయబడిన వస్త్రాలను అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి రోజు ఉదయం 10.30 నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ మేళా అందుబాటులో ఉంటుందని తెలిపారు.

చేనేత చీరలకు ప్రసిద్ధి 'సఖీ'



సఖీ వస్త్ర నిలయంలో చీరలను చూస్తున్న హీరోయిన్ ఘట్టమనేని మంజుల

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ రోడ్డు నం.1లో చేనేత వస్త్రాల నిలయం సఖి శుక్రవారం ప్రారంభమైంది. ఈ షోరూంను ప్రముఖ హీరోయిన్ ఘట్టమనేని మంజుల, పరమహంస శ్రీ వాసుదేవానందగిరి స్వామి, యోగిని శ్రీ చంద్రకాళీ ప్రసాద మాతాజీ, భాగవతుల వెంకట భార్గవ మూర్తి, సఖి వ్యవస్థాపకులు రావులపల్లి దుర్గా చంద్రశేఖర్, రావులపల్లి సాయికృష్ణలు, రమ్య రోహిణిలు ప్రారంభించారు. కంచి చేనేత చీరల కలెక్షన్‌కు ప్రసిద్ధి చెందినది సఖీ అన్నారు.

సిటిజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వాక్‌థాన్

శేరిలింగంపల్లి: వరల్డ్ హార్ట్ డే సందర్భంగా శుక్రవారం నల్లగండ్లలోని సిటిజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది వాక్ థాన్ నిర్వహించారు. సిటిజన్ హాస్పిటల్ నుంచి భెల్ చౌరస్తా వరకు హాస్పిటల్ రీజినల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్ వాక్‌థాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ మానసిక, శారీరక ఒత్తిడి, నిద్ర లేమి కారణంగా గుండె జబ్బులు పెరుగుతున్నాయన్నారు. సాధ్యమైనంత వరకు ఒత్తిడి లేకుండా చూసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి రోజు వాకింగ్, వ్యాయామం దినచర్యలో భాగంగా కావాలన్నారు. హాస్పిటల్ సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ కోగంటి మాట్లాడుతూ ఒళ్ళు నొప్పులు, నీరసం, నిద్రలేమి, ఆందోళన, కోపం, మతిమరుపు వంటివి గుండె జబ్బుకు ముందస్తు సూచనలుగా అనుమానించాలన్నారు.

'పాదయాత్ర ప్రజలకు మరింత చేరువ చేసింది'

- పాదయాత్రలో ప్రతి సమస్యను తెలుసుకోగలిగాను
- వాటిని పరిష్కారించేందుకు నిధులు మంజూరు చేశాం
- ఇప్పుడు అభివృద్ధి పనులు ప్రారంభించుకుంటున్నాం
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





ఓల్డ్ బోయిన్‌పల్లి, కూకట్‌పల్లి డివిజన్లలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, సత్యనారాయణ

ఓల్డ్‌బోయిన్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలో 45 రోజులు పాటు తాను చేసిన పాదయాత్ర ప్రజలకు మరింత చేరువ చేసిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. పాదయాత్ర ద్వారా చిన్న చిన్న గల్లీల్లోని సమస్యలను తెలుసుకోగలిగానని తెలిపారు. వాటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నిధులు మంజూరు చేసుకోగలిగామని పేర్కొన్నారు. ప్రస్తుతం తన దృష్టికి వచ్చిన సమస్యల పనులను ప్రారంభించుకుంటున్నామని అన్నారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో రూ.122కోట్లతో పనులు..

◆ ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో స్వర్ణధామనగర్ ముత్యాలమ్మ ఆలయం దగ్గర, ఆర్‌ఆర్‌నగర్ రోడ్డు నం.10 దగ్గర, కళింగ ఎన్‌క్లేవ్ పావనీ రెసిడెన్సీ దగ్గర, గంగపుత్ర సంఘం కమ్యూనిటీహాల్, మల్లికార్జుననగర్ రోడ్డు నం.4 జీఎంఆర్ రెసిడెన్సీ దగ్గర, సాయికృష్ణకాలనీ సాయిబాబా టెంపుల్, సిండికేట్ బ్యాంక్‌కాలనీ దుబాయిగేట్ దగ్గర, బడే మజీద్ వెనుక, అంజయ్యనగర్ కల్లు కాంపౌండ్ వెనుక ప్రాంతాలలో రూ.3కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలసి ఆయన ప్రారంభించారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రూ.122 కోట్లతో డ్రైనేజీలు, రోడ్లను నిర్మిస్తున్నామని ఇవన్నీ నియోజకవర్గంలోని పాదయాత్రలో వచ్చిన సమస్యలకు పరిష్కారమేనని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందుతున్న నగరంలో బస్తీలు కూడా ఎంతో మెరుగ్గా ఉండాలని ప్రజలకు మౌలిక సదుపాయలు కల్పిస్తూ ముందుకెళ్తున్నామని అన్నారు. ఆకలితో వచ్చే వారికి అన్నం పెట్టి కడుపు నింపే మన భాగ్యనగరం మరింత అభివృద్ధి జరిగేలా మంత్రి కేటీఆర్ చేస్తున్న కృషి అమోఘమన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ హైదరాబాద్ మహానగరానికి బ్రాండ్ అంబాసిడర్లని కొనియాడారు.

◆ ప్రజల ఆదరాభిమానాలతో రాబోయే ఎన్నికల్లో మరోసారి బీఆర్‌ఎస్ విజయం సాధించి మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎదురులేని శక్తిగా ఎదుగుతారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్‌గౌడ్, డీఈ బాలకృష్ణ, ఏఈ అరవింద్‌రావు, ఏఈ తేజ, వర్క్‌ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, నాయకులు నరేందర్‌గౌడ్, మక్కాల నర్సింగ్‌రావు, సయ్యద్ ఏజాజ్, కర్రె జంగయ్య, బల్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి డివిజన్‌లో..

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి డివిజన్‌లో విజ్ఞానపురి గణేష్ మండపం, సాయిబాబా కాలనీ, దయార్‌గూడ, సంగీత్‌నగర్, రామయ్యనగర్, ఓల్డ్ విలేజ్, శాంతినగర్, శేషాద్రినగర్, వెంకట్రావునగర్, కృష్ణానగర్, పూల్‌బస్తీ ప్రాంతాల్లో సీసీ రోడ్డు లేయింగ్ పనులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.

అక్టోబర్ 3న ప్రగతి నివేదన సభకు తరలిరండి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- సభకు మంత్రి కేటీఆర్ విచ్చేస్తున్నట్లు వెల్లడి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సెక్రటరీలతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు ప్రజలకు అర్థమవుతున్నాయని అన్నారు. అదే విధంగా సంక్షేమ పథకాలకు సంబంధించి ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా నిరుపేదలకు అందేటట్లు అందరూ సహకరించాలని సూచించారు. 45 రోజులుగా నిర్వహించిన పాదయాత్రలో స్థానికులు తెలిపిన చిన్న సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 3వ తేదీ ఫోరమ్ మాల్ కేటీఆర్ పార్కు వద్ద జరిగే కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రగతి నివేదన సభలో మంత్రి కేటీఆర్ వస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ డివిజన్‌ల నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా తదితరులు పాల్గొన్నారు.



క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు, ముఖ్య నేతలతో సమావేశమైన ఎమ్మెల్యే కృష్ణారావు

ఆశావర్కర్లకు న్యాయం చేయాలి

సీఐటీయూ నాయకుల డిమాండ్

బాలానగర్: తెలంగాణ రాష్ట్రంలో ఆశావర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా 5 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ఏమి పట్టనట్టు వ్యవహరించటం దుర్మార్గమని సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. ఆశావర్కర్లు 18 సంవత్సరాలుగా గర్భిణులు, పేదలకు సేవ చేస్తూనే ఉన్నారన్నారు. కరోనా కష్టకాలంలో వారి ప్రాణాలను తెగించి సేవలు అందిచారన్నారు. ఇటువంటి ఆశావర్కర్లకు పారితోషకం పేరుతో కార్మికవర్గ దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశావర్కర్లకు వెంటనే 18 వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్, ప్రమాదబీమా ఐదు లక్షలు వర్తింపజేయాలన్నారు. ఆశావర్కర్ల చదువును బట్టి వారికి పోస్టులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సౌభాగ్య, ఎం. మౌనికా, డి. అనిత, సబియా, విజయ, కనకదుర్గ, అశ్వినీ, స్రవంతి, సరళ, స్వాతి, మంజుల, షాహిద, బి. పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ హార్ట్ డే.. సీపీఆర్‌పై శిక్షణ

మాదాపూర్: వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మాదాపూర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.శరత్ రెడ్డి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితి ఏర్పడినపుడు మరణం సంభవించకుండా సీపీఆర్ ద్వారా కాపాడేందుకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ హాస్పిటళ్లలో దేశవ్యాప్తంగా 30వేల మందికి పైగా శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. హార్ట్ సేవర్స్ పేరుతో దేశవ్యాప్తంగా సీపీఆర్ శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ ప్రచారంలో పాఠశాలలు, రెసిడెన్షియల్ సొసైటీలు, ప్రభుత్వ ఏజెన్సీలు, పోలీస్‌స్టేషన్‌లు, వివిధ కమ్యూనిటీలు ముఖ్యపాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ అనిల్‌కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యర్థుల వ్యయంపై అధికారులకు శిక్షణ

ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



సాక్షి, మేడ్చల్ జిల్లా: రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి నియమావళిపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. శాసనసభ ఎన్నికలు–2023 అభ్యర్థుల వ్యయంపై శుక్రవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులకు ప్రారంభించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, వెనుకబడిన తరగతుల సంక్షేమ జిల్లా అధికారి కేశూరామ్, రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్, డీసీవో శ్రీనివాసమూర్తి, జిల్లా ట్రెజరీ అధికారి నర్సింహరావు పలు విషయాలపై సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికల వ్యయానికి సంబంధించి మానిటరింగ్ చేయడం, ఈవీఏంలు, పోలింగ్ కేంద్రాలు, చట్టపరమైన నిబంధనలు, ఫిర్యాదులు తదితర వివరాలతో కూడిన సమాచారాన్ని శిక్షణ కార్యక్రమంలో పేర్కొన్నారు. జిల్లాలో శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాల్సిన బాధ్యత కూడా ఎన్నికల అధికారులపై ఉంటుందని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ, వీఎస్టీ, వీవీటీ, అకౌంటింగ్ బృందం, ఎక్సైజ్ బృందం పాల్గొంది.

డెబ్రిస్ కలెక్షన్ పాయింట్ ఇక్కడే..

జగద్గిరిగుట్ట: షాపూర్‌నగర్, హెచ్ఎంటీ పైప్‌లైన్ రోడ్డులో కన్స్‌ట్రక్షన్ అండ్ డెబ్రిస్ కలెక్షన్ పాయింట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 1200 గజాల విస్తీర్ణంలో జరుగుతున్న పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఇటీవలే జీహెచ్ఎంసీ, రాంకీ సంబంధించిన ఉన్నతాధికారులు ఈ పాయింట్‌ను పరిశీలించారు. డిమాలిష్ చేసిన భవన మెటీరియల్ ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఈ పాయింట్ వద్ద డబ్బు చెల్లిస్తే ఆ మెటీరియల్ కలెక్ట్ చేసుకుంటారు. ఇక్కడి నుంచి దీనిని ప్రాసెసింగ్ కోసం జీడిమెట్లలోని ప్లాంట్‌కు తరలిస్తారు. డిమాలిషింగ్ చేసిన బిల్డింగ్ మెటీరియల్‌ను రోడ్లపై, ఖాళీగా ఉన్న ప్రదేశాలలో వేయకుండా చేయడమే తమ ప్రయత్నమన్నారు. ఇప్పటికే ఇదే రోడ్డులో ఉన్న డంపింగ్‌యార్డ్‌ను తరలించి జీహెచ్ఎంసీ, రాంకీ ఎస్‌సీటీపీ ప్లాంట్ ఏర్పాటు చేసి సక్సెస్ కావడం, ఇప్పుడు ఈ కన్స్‌ట్రక్షన్ అండ్ డెబ్రిస్ కలెక్షన్ పాయింట్‌ను ఏర్పాటు చేస్తున్నారు.



హెచ్ఎంటీ పైప్ లైన్ రోడ్డులో ఏర్పాటు చేసిన కలెక్షన్ పాయింట్

తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు

- హెచ్‌సీయూ తెలుగుశాఖ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు

రాయదుర్గం: తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు రావడమనేది సమాజంలో వస్తున్న మార్పులకు, ఒక ప్రజాస్వామిక ఆలోచనా ధోరణికి నిదర్శనమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ తెలుగు శాఖ కార్యాలయం నుంచి జంగారెడ్డిగూడెంలోని ఛత్రపతి శివాజీ త్రిశత జయంతి వేడుకల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు' అనే అంశంపై ఒక రోజు అంతర్జాతీయ సదస్సులో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యం ఒకవైపు భారతీయ సమైఖ్యతను, సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తూనే, తెలుగు వారి అస్తిత్వాన్ని కాపాడుకుంటూ సామాజిక మార్పుని ఆహ్వానిస్తూ వివిధ సాహిత్య ధోరణులు వచ్చాయని ఆయన సోదాహరణంగా వివరించారు. ఆధునిక వచన కవిత్వంలో వచ్చిన మార్పుల్లో మినీకవిత్వం, హైకూలు, నానీలు, నానోలు, ముక్తకాలు, టుమ్రీలు, మొగ్గలు, రవ్వలు, రెక్కలు మొదలైన ప్రయోగాలు కనిపిస్తున్నాయని వాటిని సాహిత్యంలో నూతనత్వానికీ ,నూతన అభిరుచులకు ప్రాతినిధ్యాలుగా తీసుకోవాలన్నారు.

మిలటరీ హోటల్‌ను ప్రారంభించిన మేయర్

శేరిలింగంపల్లి: నల్లగండ్ల హుడాకాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 1980 మిలటరీ హోటల్‌ను శుక్రవారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ రుచికరమైన ఆహార పదార్థాలు అందించే వారు వినియోగదారుల మన్ననలు పొందుతారన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ సబిహా బేగం



ఉచిత వైద్య శిబిరంలో పన్నాల హరీశ్‌రెడ్డి, సద్గుణరెడ్డి తదితరులు

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీవివేకానందనగర్‌లో శుక్రవారం లయన్స్ క్లబ్ బంజారాహిల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ సబిహా బేగం ప్రారంభించారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్రావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం చాలా సంతోషకరమన్నారు. ఈ శిబిరంలో షుగర్, బీపీ, కంటి పరీక్షలతో పాటు ఈసీజీ,జనరల్ ఫిజీషియన్‌లో ఉన్న అన్ని టెస్టులు చేసి వారికి సలహాలు, సూచనలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, రోణంకి జగన్నాథం, రవీందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సత్యనారాయణ, రాముయాదవ్, నంజీవ, రమేష్, యోగి రాజు, బ్రహ్మం, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం..

మూసాపేట డివిజన్ అవంతినగర్ తోట కమ్యూనిటీహాల్‌లో బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ మెంబర్ సద్గుణరెడ్డి ఆధ్వర్యంలో ఆయుర్వేదిక్ వైద్యులచే ఉచిత వైద్య శిబిరం, ఉచిత మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని పరిసర ప్రాంత వాసులు వినియోగించుకోవాలి ఆమె కోరారు. ఈ వైద్య శిబిరంలో 150మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకొని మందులు ఉచితంగా పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి,డివిజన్ అధ్యక్షులు పి.మనోహర్, అవంతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకుడు నాగరాజ్, మూసాపేట డివిజన్ ఉపాధ్యక్షుడు రమేష్ నాయర్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, శ్రీకాంత్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌కు అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌కు ఆహ్వానం

బాలానగర్: అమెరికాలోని ఐఈఓఎం సొసైటీ నిర్వహించే 'స్మార్ట్ మొబిలిటీ అండ్ వెహికల్ ఎలక్ట్రిఫికేషన్'అనే అంశంపై అక్టోబర్ 10–12వ తేదీల్లో జరిగే అంతర్జాతీయ సెమినార్ జరుగనుంది. ఈ కాన్ఫరెన్స్‌కు జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ డా.మంజూరు హుస్సేన్‌కు ఆహ్వానం అందింది. ఈ కాన్ఫరెన్స్‌లో అనేక దేశాల్లోని ప్రముఖ విద్యావేత్తలు పరిశోధనవేత్తలు పాల్గొనున్నట్లు తెలిపారు. జేఎన్‌టీయూలో జరిగే అనేక పరిశోధనలు, కొత్త ఆవిష్కరణ కోసం చేస్తున్న కృషిని అక్కడి వివరిస్తానని రిజిస్ట్రార్ తెలిపారు. జేఎన్‌టీయూ సాధించిన విజయాలు, యూనివర్సిటీలో పరిశోధనకు ఇస్తున్న ప్రాధానం, టెక్నాలజీ రంగాన్ని తెలంగాణ ప్రభుత్వం ఏ విధంగా ప్రోత్సహిస్తుందో కాన్ఫరెన్స్‌లో వివరిస్తానన్నారు. ఈ అవకాశం కల్పించి ప్రోత్సహిస్తున్న వీసీ డా. కట్టా నర్సింహారెడ్డి, రెక్టార్ గోవర్ధన్, మెకానికల్ డిపార్టుమెంట్‌లో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

వినాయక లడ్డూ వేలంపాటలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. అనేక మండపాల్లోని గణనాథులను నిమజ్జనం చేయగా మిగిలిన మండపాల్లోని వినాయకుడికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం, లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. లడ్డూ వేలం పాటలో లక్షల పైగా భక్తులు పోటీ పడి దక్కించుకున్నారు. సాయంత్రం భారీ ఎత్తున ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.



అంజయ్యనగర్‌లో గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర నర్సింహయాదవ్



ధర్మారెడ్డికాలనీలో లడ్డూను రూ.5,52,116కు దక్కించుకున్న డా. రవీంద్ర కుమార్



రామకృష్ణ నగర్‌లో ఏర్పాటు చేసిన మండపంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు



రామారావునగర్‌లో లడ్డూను రూ.1.80లక్షలకు దక్కించుకున్న దిలీప్, ప్రదీప్, సందీప్



సాయిపద్మజా ఎవెన్యూలో లడ్డూను రూ.42వేలకు కైవసం చేసుకున్న సోమేష్ జైన్



వెంకట పాపయ్య నగర్ లడ్డూను రూ.1.80లక్షలకు కైవసం చేసుకున్న సైకిల్ షాపు నాగరాజ్



అవంతినగర్ తోట కమ్యూనిటీహాల్ లడ్డూను రూ.2.73లక్షలకు దక్కించుకున్న వివేకారెడ్డి



గణేశ్ లడ్డూని రూ.5.13లక్షలకు దక్కించుకున్న కొండల్‌రెడ్డి



వివేకానందనగర్ లడ్డూను కైవసం చేసుకున్న దాసరి సత్యనారాయణ, వరప్రసాద్



గాయత్రినగర్ ఉత్సవ కమిటీ లడ్డూను రూ.1.05 లక్షలకు దక్కించుకున్న జయలక్ష్మి, సంజీవ్



కాకతీయనగర్‌లో వినాయక లడ్డూని లక్ష వెయ్యి రూపాయలకు దక్కించుకున్న ఎన్. వెంకటరాజు



ఇంద్రప్రస్థ అపార్టుమెంట్‌లో రూ. 2.41లక్షలకు దక్కించుకున్న నరసింహ, అపర్ణ దంపతులు